సెప్టెంబర్ 2016
రూ. 25/-

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక



విద్వన్మూర్తులు
వెంకట రామన్ ఘనపాఠి
విశ్వనాథ గోపాల కృష్ణలకు
రాష్ట్రపతి పురస్కారం

# శ్రీ మట్టపల్లి లక్ష్మీనృసింహ స్తోత్ర నవరత్నములు



- గోవర్ధనం వెంకట నరసింహాచార్య

శ్రీ లక్ష్మీ భూమినీళా ముఖయువతి ముఖాంభోజ దీప్తార్కబింబం
సద్యః ఖద్యోత మాలా నిభశుభమణి భృద్దేమదీప్యత్కిరీటం
శుంభత్కుంభీంద్రకుంభస్థల సదృశ మహా దీర్ఘబాహాంతరాళం
వందేహం దేవదేవం మదవనకరధీ ర్మట్టపల్లి నృసింహం 1

రంగత్కోదండచక్రప్రథిత దరగదా ఖడ్గబిభ్రాణ హస్తం
తుండీంద్రాఖండతుండ ప్రచుర నిజ భుజ ద్వంద్వమంభోజ నేత్రం
రారాజద్వజ్రదంష్ట్రం విపుల పలు సటా కేశపాశ చ్ఛదాశం
లోకేశం నౌమి కృష్ణాసరిదచల గృహం మట్టపల్లీ నృసింహం 2

కల్యాణ స్ఫీతవాసం ఖరనఖరశిఖైః ఖండితారాతి వక్షం
నిర్వాణ శ్రీప్రదంతం నిరుపమ కరుణాలోల సన్మందహాసం
కాలాగ్ని జ్వాలా మాలా నిభనయన రుచం దగ్ధ దైతేయజాలం
ఫాలాక్షస్తుత్యపాదం నత సతత హితం మట్టపల్లీ నృసింహం 3

అక్షీణోద్యత్కటాక్షం పరుషరిపుచమూ శిక్ష దీక్షా ప్రదీక్షం
అక్షుద్రాద్రీంద్ర సాంధ్ర ధృతి సహిత మనః పద్మమద్వైత రూపం
భద్రేభాచ్ఛిద్రభద్రం కరకరవిలస చ్చక్రరాజ ప్రకాశం
దీప్యంతం వజ్రదంతం హృదయవదసదా మట్టపల్లీ నృసింహం 4

శశ్వద్విశ్వప్రకాశం శతమఖ హుతభుక్ శ ర్వగీర్వాణ సంస
ద్గంధర్వాక్షీణ యక్షేట్ శమన నిరురుతి ర్వాత పాశ్యాది దిగ్రాట్
శత్రూణాం నిస్త్రపాణామసుహరణ చణక్ష్మారణత్సింహనాదం
శ్రీదం నైజాంఘ్రియుగ్మ ప్రణత సుమనసం మట్టపల్లీ నృసింహం 5

వాణీ వీణా నినాద శ్రవణ గుణ వతా బ్రహ్మణాపూజితాంగం
భృంగంరంగత్ రుషీణాం విమల తనుజుషా మానసేష్వాతు డింభ
ప్రాణ త్రాణ ప్రవీణ శ్శమిత కలుషకృత్పూర్వ గీర్వాణ గర్వం
దృక్పర్యం గారుడార్వం వరతు హృదయతం మట్టపల్లీ నృసింహం 6

శేషీ భూతాఖిలాండం ద్రుహిణ పరికృతం దోషశోషన్మనీషం
భూషం ముక్తాఫలాష్టా పదమణి ఘటితం శేష పర్యంకవాసం
ఘోషద్రక్షోవధూనాం నికర పరిచల ద్గర్భనిర్భేదనాదం
ద్వేషం దోషాచరాణాం భయద మహమజం మట్టపల్లీ నృసింహం 7

భ్యవందివ్యాపగాంభః ప్రకర విని చల త్తుంగ భంగో పమాన
శృంగార శ్రీవిడంబ త్రివళి వళి యుతాచ్ఛిన్న గంభీర నాభిం
రంజన్మంజీర పుంజప్రతి ఘటిత లసత్పాదకంజంముకుందం
వందే శ్రీ మట్టపల్లి క్షితి భృదురుగుహా గేహవాసం నృసింహం 8

హస్త న్యస్తోగ్రశంఖ ప్రబల తరరవాపూరితా బ్జాసనాండం
హిండచ్చండాంశుకోటిప్రథిత రుచిర సద్భానభోదిక్ ప్రకాండం
నాసాది శ్వాస వాత ప్రకర వినిహత ప్రావృడం భోదతండం
నౌమిశ్రీ మట్టపల్లిపృథుల గిరితట వ్యక్త లక్ష్మీ నృసింహం 9

# దర్శనమ్

ఆధ్యాత్మిక వార్తా మాస పత్రిక

**సెప్టెంబర్ - 2016**

సంపుటి-12 విడిప్రతి: రూ.25/- సంచిక-12

పేజీలు 68

**ఎస్ఆర్ఎస్ పబ్లికేషన్స్ ప్రచురణ**



స్ఫూర్తిప్రదాత
**కీ.శే. మరుమాముల రాజమౌళిశర్మ**
గౌరవ సంపాదకులు
**యాయవరం చంద్రశేఖరశర్మ**
**ఆర్.వి.వి. కృష్ణారావు**
**మరుమాముల దత్తాత్రేయశర్మ**
ప్రధాన సంపాదకులు
**మరుమాముల వెంకటరమణశర్మ**
ప్రచురణకర్త, సంపాదకులు
**మరుమాముల రుక్మిణి**
సంపాదక మండలి
**డా. పూర్ణప్రజ్ఞా భారతి**
**అష్టకాల రామ్మోహన్**
**ఆకెళ్ల విభీషణ శర్మ**
**బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి**
**మరుమాముల రామచంద్రమూర్తి**
**ఆదరాసుపల్లి శశిధర్**
**ప్రసాదవర్మ కామఋషి**
సబ్ ఎడిటర్
**రామలక్ష్మీ సుబ్రహ్మణ్యం**
గ్రాఫిక్ డిజైనర్
**కంటె సంతోష్‌కుమార్**
ముఖచిత్రం
**భట్లపెనుమర్తి రామచంద్రరావు**
లీగల్ అడ్వయిజర్
**గోపాలకృష్ణ కళానిధి**



ప్రచురణ కార్యాలయం
**దర్శనమ్**
ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక
ఇం.నెం. 29-105/4/1, శ్రీరామ సిద్ధాంతి భవనం
న్యూ విద్యానగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్-56
ఫోన్, ఫ్యాక్స్: 040-27220401, 9441015469
**e-mail: editordarshanam@gmail.com**
**d_darshanam@yahoo.co.in**
మార్కెటింగ్: పి.ఆర్. మార్కెటింగ్, 040-27612041


దర్శనం దర్శనారామ దర్శనం సమదర్శనం
దర్శనం లోక వృత్తాంతాదర్శ దర్శిన్యపేక్షితమ్ ॥
దర్శనాం తర్ముఖ స్పర్శి సద్విమర్శావమర్శనం
దర్శన ప్రతిభూస్థానం జీయాత్ సర్వ నిదర్శనమ్ ॥
- అష్టకాల నరసింహరామశర్మ

## ఈ సంచికలో ...


విఘ్నవిదూరకారి... శ్వేతార్కమూలగణపతి ... 7
- ఐనవోలు మహతి రాధాకృష్ణ శర్మ
పుష్కరోత్సవ జ్ఞాన దర్శనమ్ ... 13
వేదశాస్త్ర విద్వన్మూర్తులకు రాష్ట్రపతి పురస్కారం ... 15
అధునాతన భవనం.. సంస్కృతభారతికి అంకితం ... 17
విఘ్నేశ్వరుని పూజ అంతరార్థం ... 18
సంస్కృత ప్రాభవాన్ని చాటిన జాతీయ సదస్సు ... 24
శంఖ లిఖితులు ... 25
- పాలకుర్తి రామమూర్తి
యతిశ్రేష్ఠులు ... 28
- డా. అనంత పద్మనాభరావు
సౌందర్య లహరి ... 30
- వంగల సంపత్కుమారాచార్య
వ్యాసభాగవతం ... 32
- వేమూరి వేంకటేశ్వరశర్మ
గీతాసారం... మార్గదర్శకం ... 36
- డా. కె. అరవిందరావు
రామాయణం రసరమ్యం ... 38
- వనం జ్వాలా నరసింహారావు
శ్రీమద్దేవీభాగవతం ... 41
- డా. వద్దిపర్తి పద్మాకర్
మహాభారత సారసంగ్రహము ... 42
- కీ.శే. పుల్లెల శ్రీరామచంద్రుడు
శివలీలలు ... 44
- డా. పులిగడ్డ విజయలక్ష్మి
తిరుమల చరితామృతం ... 46
- పివిఆర్‌కె ప్రసాద్
ఉత్తరుని ప్రగల్భాలు ... 52
- డా. ఎం.వి.ఎస్ సత్యనారాయణ
పరమాత్మ రమణుడు ... 56
- డా. కుంటముక్కల లక్ష్మీనారాయణ

# ఐకమత్యం అత్యవసరం

ఆగస్టు మాసంలో రెండు ప్రధాన సంఘటనలు జరిగాయి. ఒకటి మన హైందవ సంస్కృతిలో భాగమైనది కాగా, రెండవది మన తెలుగు సంస్కృతికి ప్రాణాధారమైన భాషకు సంబంధించినది. పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే కృష్ణాపుష్కరాలు మొదటి ఘటన కాగా, తెలుగు ప్రాచీన హోదాకు ఈ దేశపు సర్వోన్నత న్యాయస్థానం అడ్డంకులు తొలగించడం రెండవ ముఖ్య సంఘటన.

కృష్ణా పుష్కరాల విషయానికి వస్తే రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ మహోన్నత కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడానికి ఎన్ని ఏర్పాట్లు చేయాలో అన్నీ చేశారు. అధికారగణాలను పరుగులు తీయించారు. పుష్కరస్నానఘట్టాల నిర్మాణాలు, పాతవాటి పునరుద్ధరణ, భద్రత ఏర్పాట్లు.. ఒకటేమిటి అన్నింటినీ సువ్యవస్థితంగా నిర్వహించే ప్రయత్నాలు చేశారు. మన ప్రభుత్వ వ్యవస్థలో పైవాడు ఎంత గట్టిగా పట్టుపట్టినా, కిందవాడికి శ్రద్ధ లేకపోతే ఎలా ఉంటుందో ఒకటి రెండు ఘటనలు జరిగినా, మొత్తం మీద పుష్కరాలు ఘనంగా సాగాయి. నవతరానికి ఇదిరా మన సంస్కృతి, నది మనకు తల్లిరా అని మళ్లీ చాటి చెప్పాయి ఈ పుష్కరాలు. సర్వసాధారణంగా అల్పసంఖ్యాకవర్గాల కొమ్ముకాసే ప్రభుత్వవర్గాలు ఈసారి హిందువుల సంస్కృతికి పెద్దపీట వేశాయి. డబ్బు కృష్ణలో నీళ్లకన్నా బాగా ప్రవహించింది అనే అపప్రథ కలిగినా, మంచిపనులు చేసేటప్పుడు జరిగే అల్ప లోపాలను పరిగణించకూడదు అని పెద్దల మాట. హైందవ ధర్మచైతన్యాన్ని సరిగ్గా గుర్తించి, పరిస్థితికి తగినట్లుగా ఏర్పాట్లను చేసిన ఇరు ప్రభుత్వాలను, ప్రభుత్వాధినేతలైన ఇద్దరు చంద్రులను అభినందించాల్సిందే.

పుష్కర నిర్వహణలో ఓగో, బాగో ప్రభుత్వాలు తమ కర్తవ్యాన్ని విజయవంతంగా నిర్వహించాయి. ఈ మహోత్సవ సమయంలో ప్రజలమైన మనమేం చేశామో కూడా తెలుసుకోవాలి. ప్రభుత్వాలు వద్దురా అన్నా వినకుండా నదుల్లో ఈదే ప్రయత్నాలు చేసింది యువత. ఫలితం నలుగురి మునక, దుర్మరణం. ప్రయాణాల సమయంలో తక్కువ నగలతో పొండి అని ప్రభుత్వాలు, పెద్దలు చెప్పినా వినకుండా వాటిని చేతివాటం నిపుణుల పాలు చేసుకున్నాం. పెద్దలకు పిండప్రదానాలు చేసే హడావిడిలో అసలు ఆ పని చేయిస్తున్నది బ్రాహ్మణుడేనా? కాదా? అన్నది కూడా గమనించకుండా, నకిలీ పురోహితుల వలలో పడి అమంత్రకం, అపమంత్రకమైన పిండప్రదాన విధులను నిర్వహించుకున్నాం. పుష్కరానికి ఒకసారి వచ్చే పుష్కరాలను సరిగ్గా వినియోగించుకోలేక పోయాం. ఇది కచ్చితంగా మన నిర్లక్ష్యమే. గతించిన మన పితృదేవతలు మనలోని శ్రద్ధను మాత్రమే గమనించే మృదుమనస్కులు కనుక సరిపోయింది. లేకపోతే పుణ్యకాలమూ గతించేది, చేతిచమురూ వదిలేది.

ఇక రెండవ ప్రధానాంశం తెలుగు భాషకు ప్రాచీనహోదాకు సంబంధించిన అడ్డంకులు తొలగిపోవడం. తెలుగు ప్రాచీనభాషల్లో ఒకటి. అతి ప్రాచీనకాలం నుంచి ఉనికిలో ఉండడమే కాదు, ఈ భాషలో వేయిసంవత్సరాలకు పైబడిన కాలంలో అపారమైన సాహితీసాగరం పరిఢవిల్లింది, దీన్ని ప్రాచీనభాషల జాబితాలోకి చేర్చండి అని ఎన్నో విన్నపాలు చేసుకోగా, చేసుకోగా ముక్కుతూ మూల్గుతూ గత ప్రభుత్వం తెలుగును ప్రాచీనభాషగా గుర్తించింది. మొదటి నుంచి తెలుగుకు ప్రాచీనభాష హోదా రాకూడదని అనేకవిధాలుగా అడ్డం పడ్డ తమ్ముళ్ల మనోభావాలకు వ్యతిరేకంగా అప్పటి ప్రభుత్వం తెలుగుకు ప్రత్యేక భాష హోదా ఇవ్వడం నచ్చని ఒక తమిళ తంబి ఈ ప్రక్రియకు అడ్డంపడేలా ఉన్నత న్యాయస్థానంలో వ్యాజ్యం వేశాడు. ఫలితంగా తెలుగుకు దక్కిన ప్రాచీనభాష హోదా అమలు ఆగిపోయింది. ఇది వాస్తవానికి తోటి తమ్ముళ్లకు ద్రోహం చేయడమేనని తమిళతంబీలకు తెలుసు. అయినా పక్కవాడు బాగుపడకూడదు అన్న దుగ్ధ వాళ్లకి సహజమే. ఈ వ్యాజ్యాన్ని ఉన్నత న్యాయస్థానం మన పక్షాన తీర్పునిచ్చింది. తెలుగుకు చివరాఖరికి ప్రాచీనభాష హోదా దక్కింది. ఇది మనం పండుగ చేసుకోవాల్సిన విషయం.

మన మాతృభాషకు ప్రాచీనహోదా లభించడం వల్ల మన భాషాసాహిత్యాలను మరింత పరివృద్ధం చేసుకోవడానికి, ఇంకా అనేక పరిశోధనలు చేసి అమూల్యమైన సాహితీసాగరాన్ని మరింత మథించి, ఇప్పటికీ ఉనికిలోకి రాని, సరైన గుర్తింపు లభించని అనేక సాహిత్యప్రక్రియలను, కావ్యాలను, కవులను వెలుగులోకి తీసుకురావచ్చు. ఒక్క నిందాపూర్వక వ్యాఖ్య తెలంగాణాలోని సాహిత్యాన్ని గవేషించి, గోల్కొండ పత్రిక రూపంలో ఎంతోమంది కవులను, వారి కవితలను వెలుగులోకి తీసుకురావడానికి దోహదమైంది. ఇప్పుడు ఎవడో మనల్ని ముల్లుగుచ్చినట్లు మాట అనక్కర్లేదు. మనంతట మనమే ఎంతో పరిశోధన చేసి అపూర్వమూ, అప్రకటితమైన మన కవులను, కావ్యాలను, ప్రక్రియలను వెలుగులోకి తీసుకురావచ్చు. మన భాషలో విజ్ఞానశాస్త్ర శబ్దకోశాలను, పరిభాషలను తయారు చేసుకోవచ్చు.

(మిగతా 37వ పేజీలో)

# పాఠక దర్శిని




## విజ్ఞానాత్మకంగా ఉంది

కృష్ణా నది పవిత్రత, విశేషాలు తదితర అంశాలతో కూడిన కృష్ణా పుష్కర సంచిక ముఖచిత్రం, విశేషాలు చాలా విజ్ఞానాత్మకంగాను, ఆధ్యాత్మికపరంగానూ చక్కగా ఉంది. గీతాసారం, తిరుమల చరితామృతం శీర్షికలు పత్రికకే మకుటాయమానంగా నిలిచాయి. 'పరమాచార్య పావనగాథలు', 'పరమాత్మ రమణుల' విశేషాలు మార్గదర్శకంగా ఉన్నాయి. ఆగస్టు 15న అరవిందుని జన్మదినం. వీరి గురించిన వ్యాసం ఉంటే మరింతగా పత్రిక రాణించేది. ఏదిఏమైనా ఆద్యంతం చక్కగా తీర్చిదిద్దుతున్న దర్శనమ్ సంపాదక వర్గానికి అభినందనలు.

**- జొన్నలగడ్డ సత్యనారాయణ, మాజీ ఎడిటర్, ఆంధ్రజ్యోతి వీక్లీ, చెన్నై**

## ఆలయాలు కూల్చడం ఘోరం

అభివృద్ధి పేరుతో ఆలయాలను కూల్చి వేయడం ఘోరం. లౌకికదేశం అని చెప్పుకుంటున్నప్పుడు అన్ని మతాలను సమానంగా చూడాల్సిన ప్రభుత్వాలు హైందవాన్ని కించపరిచే విధంగా ఆలయాలు కూల్చడం ఆశ్చర్యంగా ఉంది. ఇది హైందవ ధర్మం పట్ల చిత్తశుద్ధి లేకపోవడమే. వేదాల్లో విజ్ఞానాంశాలు శీర్షికన ఇస్తున్న అంశాలు విజ్ఞానదాయకంగా ఉంటున్నాయి. ఇప్పుడు మనం గొప్పగా చెప్పుకునే ప్రక్రియలు మన పురాణాల్లో ఎప్పుడో జరిగాయని తెలుసుకుని మేము గర్వపడ్డాం. కృష్ణా నది బొమ్మల కథ బాగుంది. పంచతంత్రం కథలు ఆకట్టుకుంటున్నాయి.

**- కె. దయాకర్, హైదరాబాద్**

## పుష్కర ప్రభను దర్శింపచేసిన సంచిక

ఆగస్టు నెల సంచిక 'కృష్ణవేణి' పుష్కర ప్రభలతో శోభిల్లుతూ మాడెందములకు ఆనందం కలిగించింది. ముఖ్యంగా 12 సంవత్సరాలకోసారి వచ్చే కృష్ణా పుష్కర మహిమల వివరణ, తెలుగింటి విరిబోణి కృష్ణమ్మ చరితం, కృష్ణా పుష్కర స్నాన మహిమ, నదీ ప్రస్థానాలకు సంబంధించిన వ్యాసాలతో 'దర్శనమ్' అలరించింది. కృష్ణా తీర ప్రాంతంలో ఉన్న 138 తీర్థాల నామధేయాలు, కృష్ణాష్టకమ్, చినజీయర్ స్వామి ప్రవచనం, పుష్కర వైశిష్ట్యం మొదలైన పుణ్యప్రదమైన విశేషాలెన్నిటినో దర్శనంలో సవివరంగా ప్రచురించడం చాలా బాగుంది. యతిశ్రేష్టులు శీర్షికన ఇస్తున్న వ్యాసం ఆసక్తిదాయకంగా ఉంది. పరమాచార్య 'కట్నం పేచీ కథ' ఆశ్చర్యం కలిగించింది.

**- కె. వివేకానందమూర్తి, నంద్యాల**

### 'దర్శనమ్' చందా వివరాలు

| | |
|---|---|
| సంవత్సర చందా | రూ. 300 |
| మూడు సంవత్సరాలకు | రూ. 900 |
| ఆరు సంవత్సరాలకు | రూ. 1800 |
| జీవిత చందా(12 సం.లు) | రూ. 3600 |
| పోషకులు | రూ. 10000 |

'Darshanam' Syndicate Bank, Malkajigiri branch
A/c. No. 30632010015813
IFSC Code : SYNB0003063

### చందాదారులకు విజ్ఞప్తి

మీకు అందే పత్రిక రేపర్‌పై మీ చిరునామా పైన చందా ప్రారంభ, ముగింపు నెలలు ముద్రించి ఉంటాయి. గమనించండి. ఈ నెలతో ముగియనున్న తమ చందాలను వెంటనే పునరుద్ధరించుకోవలసిందిగా మనవి. **ఎడిటర్, దర్శనమ్** పేరుతో చెక్కు/డిడి/మనియార్డరు రూపేణా చందాలను పంపాల్సిందిగా విజ్ఞప్తి. మీరు ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు రేపర్‌పై ఉన్న నెంబర్‌ను తప్పనిసరిగా రాయగలరు. చిరునామాలను స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయవలసిందిగా కోరుతున్నాం. చిరునామా మారితే తక్షణం తెలియజేయండి. - ఎడిటర్



తొలిపూజలందుకునే ఇలవేల్పు విఘ్నేశ్వరుడు. సకల విఘ్నాల నివారణకు, కార్యసిద్ధికి అంతా ప్రణమిల్లేది గణాధిపతికే. అందుకే విశ్వమంతా విభిన్న రూపాల్లో కొలువై వున్న వినాయకుడిని ఆరాధిస్తుంది. ఆ రూపాల్లో అపురూపం, అద్భుతాలకు ప్రతిరూపం శ్రీ శ్వేతార్కమూలగణపతి. వరంగల్ జిల్లా కాజీపేటలో వెలసిన ఈ మహిన్విత క్షేత్రం భక్తుల పాలిట కొంగుబంగారంగా విలసిల్లుతోంది. ఈ దివ్యక్షేత్రంపై 'దర్శనమ్' వినాయకచవితి ప్రత్యేక అర్చనగా అందిస్తున్న విశేష వ్యాసం.

# విఘ్న విదూరకారి దివ్యసన్నిధి...శ్వేతార్కమూలగణపతి

విఘ్నాలను తొలగించే గణేశుడికి అనేక రూపాలు ఉన్నాయి. ఏ దేవునికీ కనిపించని రూపాలు మనకు తొలిపూజలందుకునే గణపతిలో కనిపిస్తుంటాయి. గణపతి రూపాలు 64 అని, అందులో ముఖ్యంగా 32 ఉన్నాయని అందులో షోడశ రూపాల గణపతులకు అత్యంత ప్రాధాన్యం ఉన్నదని పురాణాల్లో ఉంది. నారదాది పురాణ గ్రంథాలలో తెల్లజిల్లేడు వృక్షం పరిపూర్ణంగా 100 సంవత్సరాలు పూర్తయి ఆ వృక్షపు మూలములో గణపతి ఆకృతి తయారవుతుందని ఉంది. అయితే అలాంటి వృక్షం దొరకడం అట్టి రూపాన్ని సంపాదించటం కొంత దుర్లభం. ఏ చెట్టు వేరులైనా పాములు, తొండముల మాదిరిగా కనిపిస్తాయి. అలా కనిపించే ప్రతి వేరు శ్వేతార్కమూలగణపతి కాదని అంటారు. అయితే తెల్లజిల్లేడు చెట్టు గొప్పతనం ఏమిటంటే గణపతి ఉపనిషద్‌లో చెప్పినట్టుగా త్వం మూలధారే స్థితోసినిత్యం అన్నట్టుగా సహజ సిద్ధంగా ఉండే చెట్టు, గణపతి ఆకృతిలో అన్ని అవయవములతో తయారు కావటం ఒక గొప్ప విశేషం. హనుమంతుని విషయంలో కూడా పారిజాత తరుమూల వాసితం అని ఉంది. అంటే ఆంజనేయస్వామివారి ఆకృతి పారిజాత (పూలు) చెట్టు మూలంలో లభ్యమవుతుందని తెలుస్తుంది. అలాగే మర్రిచెట్టులో శివుడు, రావిచెట్టులో విష్ణువు నివసిస్తాడని అంటారు. ఏది ఏమైనా శ్రీశ్రీ కృష్ణానంద సరస్వతీ స్వామివారు అన్నట్టుగా సాధనాత్ సాధ్యతేసర్వం. ఏకాగ్రతతో సూక్ష్మ పరిశీలనతో భగవత్ విశ్వాసం కలిగి చేసేపని ఎప్పుడు వృధాకాదని పెద్దలంటుంటారు.

శ్వేతము అనగా తెలుపు అని, అర్కము అనగా జిల్లేడు అని, మూలము అనగా వేరు మొదల్లోనుండి అని అర్థాన్ని చెప్పుకొంటూ ఈ శ్వేతార్కమూలగణపతిని గూర్చి చెబుతారు. తెలంగాణా రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో గల కాజీపేట పట్టణమునందలి విష్ణుపురి వీధిలో స్థిర నివాసంగా ఉంటూ, వేలాదిమంది భక్తులకు దర్శనమిస్తున్నాడు ఈ శ్వేతార్కమూలగణపతి. గత పదిహేడేళ్ళుగా కోరిన కోర్కెలను తీరుస్తూ, కేవలం గరికలతో ప్రదక్షిణాలు చేస్తే సంకల్పసిద్ధిని ఇస్తున్నాడు ఈ గణపతి. సకలకార్యసిద్ధికరుడుగా భక్తుల మదిలో వెలుగొందుతున్నాడు ఈ శ్వేతార్కమూలగణపతి స్వామి. సర్వావయవ సంపూర్ణుడిగా, ఎలాంటి చెక్కడములు మల్చడములు లేకుండా స్పష్టంగా నేత్రాలు, నుదురు, దంతాలు, జ్ఞానదంతం, కాళ్ళు, పాదాలు, చేతులు, తల్పం,



సింహాసనం, మూషికం (ఎలుక) మోదకంలతో ఆకృతిని పొంది దర్శణమిస్తుండటం విశేషం.

దాదాపు ఐదు సంవత్సరాలు నిజరూపానికే అభిషేకాదులు జరిగేవి. అలా వేలాది మంది భక్తులు దర్శించుకొనే వారు. ఆ తరువాత పండితుల సలహా, శ్రీ స్వామివారు స్వప్నంలో చెప్పిన విధంగా పద్దెనిమిదిన్నర కిలోల వెండికవచాన్ని చేయించి, స్వామివారికి ధరింపజేశారు. ప్రస్తుతం కవచధారణలో పూజలు జరుగుతున్నాయి. శ్రీస్వామివారికి ఒక పురాణ-విశేషం, వాస్తువిశేషం కూడా ఉంది. శ్రీ స్వామివారిని సరిగ్గా తూర్పు ముఖంగా కూర్చుండ చేస్తే స్వామివారి చూపు ఈశాన్యం వైపునకు కైలాస స్థానాన్ని చూస్తున్నట్టుగా, సమస్త వాస్తు దోష నివారకుడిగా ఉండటం ఈ స్వామిలోని విశిష్టత. కాగా ఈ స్వామివారి రూపాన్ని నిశితంగా పరిశీలన చేసినట్టయితే మూషికాసుర యుద్ధసమయంలో తన కుడి దంతాన్ని బయటకి లాగి సగం విరిచి శత్రువుపై వేసినట్టుగా, తదనంతరం ఆ శత్రువు తన పాదాల చెంత చేరినట్టుగా, యుద్ధానంతరం శ్రీగణేషుడు సుఖాసీనత పొందినట్టుగా పురాణచరిత్రను కూడా కలిగి ఉండటమనేది ఇక్కడ మరో విశేషం. మంగళవారం నాడు స్వామివారిని దర్శించి ప్రదక్షిణలు చేయడం చాలా విశేషం.



### క్షేత్ర నిర్మాణ చరిత్ర

ఈ స్వామివారికి కోటిన్నర రూపాయల వ్యయంతో దేవాలయం నిర్మితమయింది. కేవలం కోరికలు సిద్ధించిన భక్తులు స్వచ్ఛందంగా ఇచ్చిన విరాళాలతో దేవాలయాన్ని నిర్మించారు. 1996 నుంచి శ్వేతార్కమూలగణపతిని సేవిస్తుండగా 1999 ఏప్రిల్ 20న శ్రీ స్వామివారి స్వప్న సాక్షాత్కారంతో నల్గొండ ప్రాంతంలోని మాడాప్రభాకరశర్మగారింటి పరిసారాలలో నుంచి లభ్యమైన తెల్లజిల్లేడు చెట్టులోని మొదలులో శ్రీ స్వామివారి మూర్తిని తీసుకుని పెద్దల ఆశీస్సులతో 1999 మే నాల్గవ తేదీన వేదపండితులు, ఉపాసనాపరులచే ప్రాణప్రతిష్ఠ చేశారు. 2002 మార్చి 17న పూర్ణచంద్రస్వామిజీవారి కరకమలములచే కవచధారణ జరిపి 2002 మే 1వ తేదీన 100 గజాల విస్తీర్ణంలో చిన్న దేవాలయాన్ని నిర్మాణం చేశారు. జ్యోతిష్య శాస్త్ర ప్రకారం శ్రీ స్వామివారికి వసంతోత్సవములు జరుపుతున్నారు. సప్తమ వసంతోత్సవములలో శ్రీ స్వామి వారికి కళ్యాణోత్సవమును ప్రారంభంచేసి 2008 నవంబర్ 1న 400 గజాల స్థలం కొనుగోలుచేసి అందు విశాలమైన రీతిలో పెద్దదేవాలయాన్ని నిర్మించారు. 2009 ఏప్రిల్ 27 నుండి మే 1వ తేదీ వరకు పంచాహ్నికదీక్షతో అయిదుగురు యతీశ్వరులు శ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారు (రాంపురం-తొగుట) శ్రీశ్రీగోవిందాశ్రమ దండిస్వామి ఉత్తర కాశి (హిమాలయాలు) శ్రీశ్రీప్రభాకరాశ్రమ స్వామి, శ్రీశ్రీభీమేశ్వరాశ్రమస్వామి వారల కర కమలములచే శ్రీ స్వామివారికి పద్దెనిమిదిన్నర కిలోల వెండితో కవచమును తయారుచేసి స్థిరప్రతిష్ఠ చేశారు. అంతేగాకుండా 2010 మే 17 నుండి 19 వరకు దేశచరిత్రలోనే మొట్ట మొదటిసారిగా శ్రీ స్వామివారికి గణాపత్య యోగపట్టాభిషేకాన్ని (తెలుగు రాష్ట్రములందు తొలిసారిగా) నిర్వహించారు. రజత కవచధారణారూఢుడై బంగారు వర్ణములాంటి సింహాసనాన్ని అధి రోహించిన గణపతిని చూడ టానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.





భక్తులే కార్యకర్తలుగా దేవాలయంలో సేవ చేస్తుంటారు. పన్నెండు మంగళవారాలు వరుసగా సేవచేయు వారిని ఈ దేవాలయంలో కార్యకర్తలుగా పరిగణిస్తారు. అదే కార్యకర్తలు వరుసగా నాలుగు వారాలు సేవకు రాని పక్షంలో అట్టివారిని కార్యకర్తలుగా

అనుమతించరు. ప్రస్తుతం 82 మంది భక్తులు వివిధ రూపాలలో కార్యకర్తలుగా ఇక్కడ సేవలను అందిస్తున్నారు. ఈ దేవాలయంలో ఇచ్చే మంగళవారం నాటి అభిషేకప్రసాదాన్ని తీసుకొని భక్తులు ఇక ఆ రోజంతా ఉపవాసమే చేస్తుంటారు. సాయంత్రం విభూది ప్రసాదం అందకపోతే వారం వరకు ఏకభుక్తం చేసే వారున్నారు. ఇక ఆ వారమంతా వారుచేసే పనులు సజావుగా ఏ ఆటంకాలు లేకుండా జరగాలంటే మంగళవారం రోజున ఏదో ఒక సమయంలో దర్శనం చేసుకొని, ప్రదక్షిణ చేసుకొంటేే గాని ఊరటచెందరు. అంతటి విశ్వాసంతో ఇక్కడి గణపతిని కొలుస్తుంటారు భక్తులు. ఇంటి ఇలవేల్పుగా కొల్చుకొనే భక్తులు కోకొల్లల్లుగా ఉంటారు. అసత్యము ఆడినవారు, దొంగతనం చేయువారు ఇక్కడ స్వామివారికి ప్రదక్షిణలు చేసి సత్యమును చాటుకొందురు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి కూడా ఇక్కడికి భక్తులు వస్తుంటారు. విదేశీయులు, అధికారులు, నాయకులు సినిమా రంగానికి సంబంధించిన వారు తరచుగా ఈ దేవాలయాన్ని సందర్శిస్తుంటారు. భక్తులు వారి వారి పనులు పూర్తవుటకుగాను 21, 26 వారాలు వినాయక వ్రతాలను చేస్తున్నారు. కార్యసాధకులు అవుతారు. సంకటహరచతుర్థికి విశేషముగా భక్తులు వస్తుంటారు. ప్రతి సంకటహర చతుర్థికి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు, పల్లకి సేవను చేస్తుంటారు.

ఈ దేవాలయములో శ్వేతార్కగణపతి స్వామివారితో పాటుగా

# గణపతి దీక్ష

గత 18 సంవత్సరాలుగా ఈ దేవాలయంలో అనేకానేక మంది భక్తులు గణపతి మాలధారణ చేసి దీక్షను తీసుకొంటున్నారు. మండలం (41 రోజులు), అర్ధ మండలం (21 రోజులు), 16 రోజుల షోడశదీక్ష, 11 రోజుల ఏకాదశదీక్ష తీసుకొంటారు. అనంత చతుర్దశి రోజున లేదా రోజులను అనుసరించి తరువాత రోజున గాని దీక్ష విరమణ చేస్తారు. చాలా మంది భక్తులు గణేశముడి, నారికేళబందికి హాజరవుతారు. వివిధ ప్రదేశాలలో దీక్ష తీసుకొను వారు ఈ దేవాలయానికి వచ్చి దీక్షా విరమణ చేస్తారు. ఈ దీక్షా సమయంలో వచ్చే నవరాత్రులలో ఈ దేవాలయంలో జరుగు వివిధ కార్యక్రమాల్లో ఏకాహం గొప్పగా చేస్తారు. దీక్షా రోజులలో దేవాలయం "ఓం గంగణపతయేనమః" అనే నామంతో మారుమ్రోగుతుంది.

**నియమాలు** : దీక్షా సమయంలో తెల్లని వస్త్రములను ధరించాలి. లుంగి, ప్యాంటు, షర్టు ఏదైన ధరించవచ్చు. పైన ఉత్తరీయంగా మాత్రం ఆరుద్ర రంగు వస్త్రాన్ని ధరించాలి. నుదుట విభూతిని, గంధాన్ని, కుంకుమను, రోజంతా విధిగా ధరించాలి. సూర్యోదయానికి ముందే నిద్రలేచి, కాలకృత్యాల తర్వాత స్నానముచేసి, సంకల్ప సహితంగా 11 మార్లు ధ్యానము చేయాలి. సంకల్పాన్ని, మూలమంత్రాన్ని (గురువు ద్వారా) ఒక గణపతి ఉపాసకునిద్వారా 'ఓంగంగణపతయే నమః' అను మూలమంత్రము ఉపదేశం తీసుకోవాలి. సంకల్పం చేసి సూర్యునికి అర్ఘ్యములు, సూర్యనమస్కారములు చేసి దేవుని పూజ చేసుకోవాలి. ఉల్లి, వెల్లుల్లి లేని శాఖాహార భోజనం, రోజుకు ఒకసారి మాత్రమే తీసుకోవాలి. త్రికాల పూజాచేయాలి. ఆఫీసుల్లో ఉంటే పగలు పాద ప్రక్షాళన చేసుకొని కూర్చున్నచోటనే కనీసం 108 సార్లైనా భగవన్నామ జపం చేయాలి. రుద్రాక్ష మాల ధరించాలి. స్త్రీలను (పార్వతీదేవివలె) గౌరవప్రదంగా చూడాలి. ఎపుడూ శాంతంగా, ప్రశాంతగా ఉండాలి, ఎవ్వరితో పరుషంగా మాట్లాడరాదు. ఎవరినైనా జై గణేష/స్వామి అని సంభోదించవలెను. నేలపై పరుండాలి. చెప్పులు వేసుకోరాదు. రోజూ ఏదైనా గణపతి దేవాలయానికి వెళ్ళాలి. చివరిరోజున, మీ సమీపంలోని ఏదైనా గణపతి దేవాలయానికి వెళ్ళి మాల



తీయాలి. ఈ దీక్షను శ్రావణ శు॥చవితి నుండి ప్రారంభించిన శ్రేష్ఠమని గణేష పురాణమునందు స్పష్టముగా చెప్పబడింది. స్త్రీ, పురుష భేదము లేకుండా చేయు ఈ వ్రతాన్ని భీమసేనుడు, పార్వతీ దేవిలాంటివారు కూడా చేసినట్లుగా గణేష పురాణమునందున్నది. దీక్షలో క్షవరంపనికి రాదు. ఉపదేశించిన మంత్రమును 4 లక్షలు గాని లేదా కనీసం 1 లక్ష వరకైనా జపముచేయాలి. దీక్ష చివరిలో, చేసిన జపమునకు పదోవంతు హోమం, దానికి పదోవంతు తర్పణం, దానికి పదోవంతు అన్నదానం, సామూహికంగా ఇంటిలోగాని ఏదైనా దేవాలయంలో గాని యధాశక్తిగా చేసుకోవాలి.

ఆదిగణపతి, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ జ్ఞానముద్రా సరస్వతీ, శ్రీ సంతోషీమాత, శ్రీ అన్నపూర్ణ దేవి, శ్రీ షిర్డీ సాయిబాబా మరియు శ్రీ సంతాన నాగ లింగేశ్వర, శ్రీ అయ్యప్ప, శ్రీ వేంకటేశ్వర, శ్రీ సీతారామలక్ష్మణాంజనేయ, శ్రీ భామారుక్మిణీ సమేత శ్రీకృష్ణ, పరివారసమేత శ్రీ సత్యనారాయణస్వామి, శ్రీ యోగాఆంజనేయ, ప్రత్యేక నవగ్రహాల ఆలయం, శ్రీ వల్లిదేవసేన సుబ్రహ్మణ్య, శ్రీ దత్తాత్రేయ, శ్రీ ప్రహ్లాదనర్సింహ స్వామి, శ్రీ హయగ్రీవ, శ్రీ గాయత్రిమాత, శ్రీ తులసిమాతలతో ఉత్తరాదిని తలపింపచేసే రీతిలో ఇక్కడి దేవాలయం, గోపుర నిర్మాణం చేయడం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. చాలామంది పండితులు ఈ క్షేత్రాన్ని దర్శించి ఇక్కడ ప్రతిష్ఠితమయిన విగ్రహమూలవిరాట్టుల స్థానాలను గమనించి తూర్పు అభిముఖముగా ఆదిగణపతి, శ్వేతార్కగణపతి రెండు గణపతులుగా ఉండటం మధ్యన క్షేత్రపాలకుడిగా ఈశాన్యదిశన పశ్చిమాభి ముఖుడై యోగముద్రలో ఆంజనేయ స్వామివారు శ్రీశ్వేతార్క గణపతిని చూడటం. పై అంతస్థులో ఆదిత్యుడు పూర్వాభి ముఖుడై శ్వేతార్కగణపతికి ఆరడుగల దూరాన పైభాగమున ఉండటం విశేషంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఇక్కడ అనేక పూజలతో పాటుగా, ప్రతి సంవత్సరం వసంతోత్సవములు, నవరాత్రోత్సవములు, అత్యంత వైభవంగా జరుగుతాయి. గత 18 ఏళ్ళ నుండి అనేక మంది భక్తులు గణేశదీక్ష తీసుకొని మాలధారణ చేస్తున్నారు.







నవరాత్రులలో ఒక్కొక్క రోజున ఒక్కోక్క అలంకారంతో, వివిధ రీతుల అభిషేకాలతో ముఖ్యంగా జ్యేష్ఠాష్టమి రోజున ప్రత్యేకంగా 428 కిలోల పసుపుతో అతి పెద్దగౌరమ్మను తయారుచేసి మూడురోజుల పాటుగా అత్యంత వైభవంగా పూజలు చేస్తారు. నవరాత్రుల్లో జరిగే పూజలను చూసి తరించాల్సిందే గాని చెప్పనలవికాదు. ప్రతిరోజు గణపతి మూలమంత్ర సహితంగా మోదకములతో గణపతిహోమము, రుద్రహవనమును విశేషించి జరుగుతాయి.

### పూజలు... దర్శన వేళలు

ప్రతిరోజు ఉదయం 6 గంటలకు దేవాలయం తెరచుట, ఉదయం 7గంటలకు శ్రీ స్వామివారికి గోక్షీరంతో అభిషేకము, ఉదయం 8 నుండి 11గంటల వరకు అర్చనలు, దర్శనములు. ఉదయం పదిన్నరకు నిత్యసహస్రమోదక గణపతిహోమము పగలు 11.15 గంటలకు మహానివేదన, 11.30 గంటలకు దేవాలయం మూసి వేస్తారు. తిరిగి సాయంత్రం 6గంటలకు దేవాలయం తెరచుట, 6.30 నుంచి అర్చనలు, దర్శనములు. రాత్రి 7గంటలకు లలితా, విష్ణుసహస్రనామ పారాయణలు, 7.30 గంటలకు నిత్యార్చన, 8.00 గంటలకు దేవాలయము మూసివేస్తారు.

### మంగళవారం పూజ జరిగే వేళలు

ఉదయం ఐదున్నర గంటలకు దేవాలయం తెరచుట, సుప్రభాతమ్. ఆరున్నర గంటలకు శ్రీ స్వామివారికి మంగళ స్నానం, 7గంటల నుండి పంచామృతాభిషేకము, నవవిధ ఫలరసాభిషేకము. సప్తవర్ణాభిషేకము జరుగుతుంది. ఉదయం ఏడున్నర నుండి పదిన్నర దాకా అర్చనలు, దర్శనములు. ఉదయం తొమ్మిదిన్నరకు నిత్యసహస్రమోదక గణపతి హోమము మరియు రుద్రహోమము 11 గంటలకు వినాయక వ్రతములు మరియు మహార్చన. మధ్యాహ్నం పన్నెండున్నరకు మహానివేదన, తదుపరి ఒంటిగంట వరకు అన్నదానం జరుగుతుంది. 12.45ని॥లకు దేవాలయము మూసివేస్తారు. తిరిగి సాయంత్రం 4గంటలకు దేవాలయము తెరచుట, 4.10 గంటలనుంచి 6.45 గంటల వరకు దర్శనములు అర్చనలు. ఆరుగంటల నుండి లలితా, విష్ణుసహస్ర నామపారాయణలు, సాయంత్రం ఏడుగంటలకు పల్లకిసేవ తదుపరి నిత్యార్చన జరుగుతుంది. ఏడున్నర గంటలకు భక్తుల ఇప్సితార్థము సాయంతన నిత్యవారపూజ జరుగుతుంది. రాత్రి 8గంటలకు దర్బారుసేవ, 9గంటలకు మహానివేదన, మహాహారతి, తీర్థప్రసాద వితరణ, భక్తులకు విభూది ప్రసాద వితరణ జరుగుతుంది.



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Darshanam+September+2016**

* * *